క్లుప్తంగా

బీజేపీ పట్టణాధ్యక్షుడి పదవికి నామినేషన్లు



సిరిసిల్లటౌన్: బీజేపీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడి పదవికి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల్లో భాగంగా ఆదివారం వైశ్యభవన్‌లో ఎన్నికల అధికారి కొక్కు దేవేందర్‌యాదవ్ 13 నామినేషన్లు స్వీకరించారు. నామినేషన్ దాఖలు చేసిన వారిలో నాగుల శ్రీనివాస్, మొగిలి రాజు, వంగ అనిల్, శిరస్వాల్ కైలాస్‌కుమార్, కొండ నరేశ్, గౌడ వాసు, ధ్యావనపల్లి భాస్కర్, తడక విజయ్‌కుమార్, మ్యాన రాంప్రసాద్, మోర శ్రీహరి, అన్నల్‌దాస్ వేణు, బలగం నాగరాజు, రాజు సింగ్ ఉన్నారు.

ప్రభుత్వ విప్ పూజలు

వేములవాడ : పట్టణంలోని భీమేశ్వర ఆలయంలో మన్యుసూక్త సహిత శత రుద్రాభిషేకం హవనం ఆదివారం వైభవంగా జరిగింది. ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం వేములవాడ బ్రాహ్మణ భాగ్యనగర సమితి నూతన క్యాలెండర్ 2025 ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం

వేములవాడరూరల్: వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు పాలకవర్గ సభ్యులు తెలిపారు. గతనెల 22న ప్రమాణస్వీకారం చేసిన సభ్యులు మొదటి సమావేశం నిర్వహించనున్నారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీని దక్కించుకున్నారు. దీంతో రైతులకు అనుకూలంగా పాలకవర్గం ఉండాలనే ఉద్దేశంతో నేడు జరిగే సమావేశంలో చర్చించనున్నట్లు తెలిసింది.

ఏజీపీకి సన్మానం



ప్రశాంత్‌ను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం వెంకటాంపల్లి మాదిగ కులసంఘం ఆధ్వర్యంలో ఆదివారం అసిస్టెంట్ ప్లీడర్ బొడ్డు ప్రశాంత్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఇటీవల నూకలమర్రికి చెందిన ప్రశాంత్ వేములవాడ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియామకం కాగా సంఘ సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్, అధ్యక్షుడు నేదూరి నాగరాజు, సభ్యులు దేవయ్య, ఆవునూరి వెంకటేశ్, మార అనిల్, నర్సయ్య, మల్లయ్య, పోచయ్య, నాగరాజు, నాయకులు బండ శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

ముస్తాబాద్ పద్మశాలీ కార్యవర్గం



ముస్తాబాద్: ముస్తాబాద్ పద్మశాలీ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడిగా కూచన నర్సింలు, గౌరవాధ్యక్షుడిగా గూడూరి రాజమల్లయ్య, ఉపాధ్యక్షుడిగా యాదారపు రాజు, ప్రధాన కార్యదర్శిగా చిలువేరి ధర్మయ్య, కార్యదర్శిగా అవధూత శేఖర్, సహాయ కార్యదర్శిగా పాశికంటి నాగులు, కోశాధికారిగా కొంక రాజు, సలహాదారులుగా పాశికంటి సత్యనారాయణ, మాదాసు యాదగిరి, కొండ సంతోష్, మ్యాన మల్లేశ్, గూడూరి రమేశ్, తుమ్మ రమేశ్, తడుక రాజయ్యలు ఎన్నికయ్యారు.

విరాళం అందజేత

కోనరావుపేట: మండలంలోని పల్లిమక్తలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయానికి పలువురు దాతలు తమవంతు విరాళం అందించారు. గ్రామానికి చెందిన అలిపిరి అంజిరెడ్డి టైల్స్, కరెంట్ సామాను కోసం రూ. 50 వేలు అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన జిన్న రాములు రూ.15 వేల విలువైన మైక్‌సెట్ ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



తంగళ్లపల్లి: మండల గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం బద్దెనపల్లిలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బుర్ర శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా వెంట రాజు, ఉపాధ్యక్షులుగా కంసాని రవీందర్, పసుల రమేశ్, శ్రీనివాస్, రడం పద్మ, సహాయ కార్యదర్శులుగా లింగంపల్లి ప్రవళిక, వెలిశాల పోశయ్య, రక్యం పుష్పను ఎన్నుకున్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

నరికేస్తున్నారు..



కోనరావుపేట: మండలంలోని అజ్మీరాతండా శివారులోని అటవీ శాఖ ప్లాంటేషన్‌ను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేశారు. అజ్మీరాతండా, మరిమడ్ల రహదారి వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ ఏర్పాటు చేశారు. గత కొన్నేళ్లుగా నీలగిరి చెట్లను పెంచుతున్నారు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు చెట్లను యథేచ్ఛగా నరికివేశారు. గత వారం రోజుల క్రితం సంఘటన జరిగినా సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పందించలేదని ఆరోపణలున్నాయి.

కందులు కొనుగోళ్లు జరిగేనా ?



వేములవాడరూరల్: వేములవాడ మార్కెట్ యార్డులో ఎలాంటి కొనుగోళ్లు లేకపోవడంతో మార్కెట్ వెలవెలబోతోంది. వరిధాన్యం కొనుగోలు ముగిసినా కందులు కొనుగోళ్లు అయినా యార్డులో జరిగేనా అని రైతులు ఎదురుచూస్తున్నారు. రెండేళ్లుగా యార్డులో కందులు కొనుగోళ్లు లేకపోవడంతో ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తున్నారు. కనీసం ఈసారైనా మార్క్‌ఫెడ్ అధికారులు ధాన్యం కొనుగోలు చేస్తారా అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడిప్పుడే రైతుల చేతికి కందులు వస్తున్నప్పటికీ మార్కెట్ శాఖ, మార్క్‌ఫెడ్ అధికారులు ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

సామాజిక సేవలో ముందుండాలి



ముస్తాబాద్: సామాజిక సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు ముందుండి పేదలు, ఆపన్నులకు అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గూడెంలో ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 40 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల వెనుకబాటుకు గురైన ప్రాంతమని, మెట్టతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి ప్రాంతంలో స్వచ్ఛంద సంస్థలు బాధ్యతగా సేవా కార్యక్రమాలను విరివిగా చేపట్టాలన్నారు. సంస్థలకు ప్రభుత్వ పరంగా అండగా ఉంటామన్నారు. ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, వైస్‌చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, ప్రేరణ సంస్థ అధ్యక్షుడు సురేశ్, కొండం రాజిరెడ్డి, సడిమెల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నామాపూర్‌కు చెందిన జింక బాల్‌రాజు అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పరామర్శించారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. ఇక్కడ ఏఎంసీ వైస్ చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, రాజు, కొంర య్య, నరేశ్, భానురెడ్డి, మహేందర్, తదితరులున్నారు.

12,13న జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్



మాట్లాడుతున్న సంగ స్వామి యాదవ్

వేములవాడరూరల్: ఈనెల 12, 13న జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సంగ స్వామి యాదవ్ తెలిపారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజుపల్లి వార్డులో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని రెండు రోజులు పాటు యువకులకు టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యువకులు క్రీడల్లో రాణించి ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఉన్నతంగా ఎదిగి గ్రామానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. టోర్నమెంట్ ప్రథమ విజేత జట్టుకు రూ. 15,వేలు, రెండోస్థానంలో విజేత జట్టుకు రూ.10వేలు, మూడోస్థానంలో జట్టుకు రూ.6వేలు, 4వ స్థానంలో విజేత జట్టుకు రూ.4వేలు, ప్రోత్సాహ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9133653345 నంబర్‌లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో గుండా గోవిందం రెడ్డి, బూర సదానందం, విక్కుర్తి లక్ష్మీనారాయణ, వనపర్తి మల్లేశం, కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి కిరణ్, స్తంభంపల్లి తిరుపతి, చందనం శ్రీనివాస్, సంతోష్, జగన్, మహేందర్, క్రీడాకారులు ప్రకాశ్, పొన్నాల శ్రీనివాస్, రేగుల రాజు,యువకులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



కోనరావుపేట: ఎస్సైని సన్మానిస్తున్న యూత్ సభ్యులు

కోనరావుపేట: యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని వట్టిమల్లలో రాయల్ చాలెంజర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్సై ప్రశాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యువకులు గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్సైని సన్మానించారు. లైవ్ జిల్లా అధ్యక్షుడు బానోత్ నరేశ్‌నాయక్, కొమ్ము దేవరాజు, నగేష్‌గౌడ్, శ్రీకాంత్, క్లబ్ సభ్యులు షఫీ, మహేందర్, సంపత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని గండిలచ్చపేటలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం క్రికెట్ టోర్నీని బీఆర్‌ఎస్ నాయకుడు నీరటి బాబు ఆధ్వర్యంలో ప్రారంభించారు. బాబు మాట్లాడుతూ ఏటా సంక్రాంతి సందర్భంగా క్రీడాపోటీలు నిర్వహించి సంక్రాంతి రోజున బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు బల్లెపు సిద్ధన్న, కర్రోళ్ల బాలకిషన్, బల్లెపు ప్రశాంత్, కుక్కల బాలయ్య, బోండ్ల శ్రీశైలం, జంగ శేఖర్, బీపేట మల్లయ్య, బల్లెపు జలేందర్, పుట్ట పర్శరాములు, భామగారి పెద్దన్న, జెల్ల ప్రభాకర్, శ్రీనివాస్, మోహన్, భాను, బాలయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **గురుకుల విద్యార్థికి రజత పతకం**



రుచిత

సిరిసిల్ల ఎడ్యుకేషన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్నబోనాలలో ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయానికి చెందిన ఎం. రుచితకు సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలో రజత పతకం సాధించినట్లు గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ థెరిసా ఆదివారం తెలిపారు. ఇటీవల హనుమకొండలో నిర్వహించిన 80 మీటర్ల హడిల్స్‌లో ద్వితీయ స్థానంలో నిలిచి బహుమతి అందుకున్నట్లు చెప్పా రు. విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు.

● **విద్యుత్ షాక్‌తో వానరం మృతి**

తంగళ్లపల్లి: మండలంలోని బస్వాపూర్‌లో ఆదివారం వానరం విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందింది. గ్రామంలోని నాలుగో వార్డులో ఉన్న కరెంట్‌పోల్‌పై ఎక్కడంతో విద్యుత్ షాక్‌తో మృతిచెందింది. కాంగ్రెస్ యూత్ నాయకుడు సాయి ప్రకాశ్, తన స్నేహితులు వినోద్, నాగరాజు, శరత్, దినేశ్‌తో కలిసి వానరాన్ని ఖననం చేశారు.

● **నూతన కమిటీ ఎన్నిక**

రుద్రంగి: ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎనుగందుల భిక్షపతి ఆధ్వర్యంలో మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఆదివారం నియమించారు. అధ్యక్షుడిగా దయ్యాల నారాయణ, ప్రధాన కార్యదర్శిగా సిద్దవెల్లి మురళి, ఉపాధ్యక్షులుగా తర్రె లింగం, సింగారపు గంగ రాజం, గసికంటి కొండయ్య, కార్యదర్శులుగా గంగారాం, గుడిసె ప్రవీణ్, తర్రె మునీందర్, సంయుక్త కార్యదర్శులుగా దయ్యాల కమలాకర్, చిట్టిపాక మల్లయ్య, తర్రె నరేందర్, గంగాధర్, గౌరవాధ్యక్షులుగా అడ్లూరి పర్శరాములు, దయ్యాల పెద్దులు, గంగాధర్, సలహాదారులుగా తర్రె మనోహర్, మల్యాల లింగయ్య, రోమాల అశోక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు గుండా థామస్ మాట్లాడారు. నూతనంగా నియమితులైన కార్యవర్గ సభ్యులకు ఎమ్మార్పీఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

● **108లో మహిళ ప్రసవం**

రుద్రంగి: పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి అంబులెన్సు సిబ్బంది పురుడు పోసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలకేంద్రానికి చెందిన మానస అనే గర్భిణి పురిటి నొప్పులతో బాధపడుతుండగా 108లో కోరుట్ల ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ, బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. అనంతరం కోరుట్లలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరినట్లు వారు తెలిపారు.

● **పేకాటాడుతున్న ఎనిమిది మందిపై కేసు**

తంగళ్లపల్లి : మండల కేంద్రంలోని మానేరు నది ఒడ్డున ఎల్లమ్మ ఆలయ ప్రాంతంలో పేకాటాడుతున్న ఎనిమిది మందిపై ఆదివారం రాత్రి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. వారినుంచి రూ.9650 నగదు, 7 సెల్‌ఫోన్లు, 5 ద్విచక్రవాహనాలను సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

● **ఆర్థికసాయం అందజేత**

ముస్తాబాద్: ముస్తాబాద్‌కు చెందిన పర్స రాజు అనారోగ్యంతో మృతిచెందగా, తోటి స్నేహితులు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. మృతుడి కూతురు సుదీక్షణ పేరిట రూ.20వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌తోపాటు రూ.4వేల నగదును తమవంతు సాయంగా అందించినట్లు తెలిపారు. ఇక్కడ శీలం స్వామి, చింతోజు అమర్, రమేశ్, శ్రీనివాస్, శేఖర్, బాలయ్య, నర్సింలు, దస్తగిరి, సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లులు



సిరిసిల్లటౌన్: జిల్లా వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో పద్మనాయక కల్యాణ మండపంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలకు అధ్యక్షుడు చిక్కాల రామారావు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి బొమ్మన రాధిక, బొమ్మన అఖిల, ద్వితీయ బహుమతి చెన్నమనేని సరిత, చింతపల్లి శ్రీలత, తృతీయ బహుమతి ప్రవళిక, ప్రత్యూష గెలుపొందారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జునేని వేణుగోపాల్ రావు, అయిలేని పాపారావు, సురభి దశరథ్‌రావు, చెన్నమనేని కమలాకర్ రావు, నాయని కిరణ్, కల్వకుంట్ల నాగేశ్వరరావు, జూపల్లి విష్ణు, కారంగుల వెంకట్రావు, మట్టపెల్లి భూపతిరావు, సురభి ప్రదీప్, కడిపత్రి అనిల్, బొమ్మ వరం దేవేందర్ రావు, అడ్వకేట్ రవీందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పింఛన్లు అందించాలి



మాట్లాడుతున్న బియ్యంకార్ శ్రీనివాస్

సిరిసిల్లటౌన్: జిల్లాలో లబ్ధిదారులకు ఆసరా పింఛన్లను వెంటనే అందించాలని పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యం కార్ శ్రీనివాస్ కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆసరా పింఛన్లు డిసెంబర్ నెల చివర ఇవ్వాల్సిన ప్రభుత్వం ప్రభుత్వం జనవరి 5తేదీ దాటినా పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. పింఛన్లను సరైన సమయానికి పంపిణీ చేయాలని కోరారు. ఇక్కడ కోశాధికారి దేవదాస్, సభ్యులు పోశెట్టి, కోడం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ప్రసాదం అందజేత

వేములవాడఅర్బన్: కరీంనగర్‌లోని ఫిలింభవన్‌లో తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెలక్కను కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి రాజన్న ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో కళాకారులు బొడ్డు రాములు, తదితరులు ఉన్నారు.

ఇసుక డంపులు సీజ్



ఇసుక డంపులను పరిశీలిస్తున్న ఎస్సై

చందుర్తి: మండలంలోని కట్టలింగంపేట గ్రామంలో ఇసుక అక్రమ డంపులను పోలీసులు ఆదివారం సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు. మండలంలోని కట్టలింగంపేటకు చెందిన మోతుకుపల్లి జలంధర్ అనుమతి తీసుకున్న ట్రిప్పుల కన్న అధికంగా ఇసుక తరలించి నిల్వ చేశాడన్న సమాచారంతో ఎస్సై అంజయ్య దాడి చేసి పట్టుకున్నారు. ఇసుక అక్రమంగా తరలించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, ఇసుకను రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

ఐదు రోజుల వ్యవధిలో ముగ్గురు మృతి

ఇల్లంతకుంట : మండలంలోని దాచారంలో ఐదు రోజుల్లోనే ఇద్దరు యువకులు, ఓయువతి మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. డిసెంబర్ 31న అర్ధరాత్రి గ్రామానికి చెందిన ఈదలకంటి రిషిత్ రెడ్డి (20) హైదరాబాద్‌లోని అబ్దుల్లాపూర్‌మెట్ సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతిచెందాడు. మరుసటిరోజే గ్రామంలోని జక్కుల అనూష (18) అనే యువతి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వారం రోజుల క్రితం గజ్వేల్ పట్టణ రోడ్డుపై బైక్‌పై వెళ్తుండగా బత్తిని సాగర్ (22) ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతిచెందాడు. ఐదు రోజుల వ్యవధిలోనే ముగ్గురు మృతిచెందడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.



కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్ గ్రామానికి వేళ్లే ప్రధాన రహదారికి సైడ్ బర్మ్స్ లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డును నిర్మించినా కాంట్రాక్టర్ సైడ్‌బర్మ్స్ పోయలేదు. దీంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వెంటనే సైడ్‌బర్మ్స్ వేయాలని వారు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి:
అంజయ్య, పంచాయతీ రాజ్ ఏఈ, సెల్ నెంబర్: 9848518443

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

రైతులకు అండగా ఉంటాం

• ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రుద్రంగి : మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి: రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మానాలలో తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ఎకరాకు రైతు భరోసా పెట్టుబడి సాయం రూ.12 వేలు అందజేస్తామన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం లాగా రోడ్లు, కొండలు, రాళ్లు, గుట్టలకు రైతు భరోసా వర్తించదన్నారు. భూమి లేని పేదలను ఆదుకోవాలని ప్రజా ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, డైరెక్టర్ గోపిడి రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, తర్రె మనోహర్, వంశీ, మోహన్, లక్ష్మన్, లింగారెడ్డి, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

వీర్నపల్లి: మండలంలోని అడవి పదిరలో అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడారు. అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. అనంతరం గ్రామంలోని బ్రిడ్జి నిర్మాణం, ఐకేపీ స్థలం, బతుకమ్మ ఘాట్, పోడు భూముల సమస్యపై ఎమ్మెల్యే ఆది దృష్టికి తీసుకుళ్లగా తనవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రవీందర్ రావు, తోట ఆగయ్య, సెస్ డైరెక్టర్ మల్లేశం, అరుణోదయ కళాకారిణీ విమలక్క, కేవీపీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి



చెక్కులు పంపిణీ చేస్తున్న వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాములు, సెస్ డైరెక్టర్ మల్లేశం

వీర్నపల్లి: పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి అని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లకావత్ రాములు, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని రైతు వేదికలో 32 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అర్హులైన వారు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి, నాయకులు కేకే మహేందర్ రెడ్డి, ఆర్‌వి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టొద్దు

ఎల్లారెడ్డిపేట: అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టవద్దని, సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేస్తే పనులు నిలిపివేస్తామని ఎంపీవో జోగం రాజు, ఈవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని నిర్మాణంలో ఉన్న ఇళ్లను ఆదివారం పరిశీలించారు. కొత్తగా ఇళ్లు నిర్మించుకునేవారు గ్రామ పంచాయతీలో పర్మిషన్ తీసుకోవాలన్నారు. కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా, సెట్‌బ్యాక్ లేకుండా ఇంటి నిర్మాణాలు చేపడుతూ నిబంధనలు పాటించడం లేదన్నారు. అనుమతులు లేని నిర్మాణాలను కూల్చివేస్తామన్నారు.గ్రామంలో సెట్‌బ్యాక్ లేకుండా ఇళ్లు నిర్మించడం సరికాదని, అన్ని అనుమతులతో నిర్మాణాలు చేసుకోవాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి కోరారు.

బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గం



బోయినపల్లి: మండలకేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పెంచాల మహేశ్, ఉపాధ్యక్షులుగా ఏనుగుల ప్రశాంత్, నల్ల అనిల్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా గుర్రం జగన్, ప్రధాన కార్యదర్శిగా దూస రాజశేఖర్, ప్రధాన అధికార ప్రతినిధిగా రెడ్డవేని రాజు, కార్యదర్శిగా సావనపెల్లి మహేందర్, కోశాధికారిగా ముద్దం వెంకటేశ్ ఎన్నికైనట్లు తెలిపారు. గ్రామశాఖ అధ్యక్షులుగా బోయినపల్లి ఈర్ల రాజు, మర్లపేట కేశవేని అంజయ్య, తడగొండ ఎడపల్లి భూమేశ్, నర్సింగాపూర్ రెడ్డవేని అనిల్, వెంకట్రావుపల్లి కొండ దినేశ్‌గౌడ్, గుండన్నపల్లి రాధా అంజయ్య, విలాసాగర్ కాసారపు కనుకయ్య, రామన్నపేట కొత్తకొండ మహేశ్, బూర్గుపల్లి గడ్డం శ్రీనివాస్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్



నారాయణపూర్‌లో చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరంగా మారిందని ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఆదివారం మండలంలోని నారాయణపూర్, బండలింగంపల్లి, సింగారం, రాగట్లపల్లి, పదిర గ్రామాల్లో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇక్కడ నాయకులు ఎస్‌కే గౌస్, వంగ మల్లారెడ్డి, మహేందర్, రాజు, నరేందర్, నిమ్మ మల్లారెడ్డి, నిమ్మ నారాయణరెడ్డి, దేవయ్య, మల్లేశం, కంచర్ల రాజు, లబ్దిదారులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం అధ్యక్షుడిగా కొండాల్ రెడ్డి

ఇల్లంతకుంట : ఆరెపల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడిగా గడ్డం కొండారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా చింతలపెల్లి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తీపి రెడ్డి తిరుపతిరెడ్డి, కోశాధికారిగా పవన్ రెడ్డి ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులను శాలువాతో సన్మానించారు.